క్లుప్తంగా

పార్టీ అభివృద్ధికి కృషిచేయాలి

అడ్డాకుల: గ్రామాల్లో కొత్తగా ఏర్పాటవుతున్న యూత్ కాంగ్రెస్ బూత్ కమిటీల సభ్యులు పార్టీ అభివృద్ధికి కృషిచేయాలని మండల యూత్ అధ్యక్షుడు శరత్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకుడు హేమవర్ధన్‌రెడ్డి సూచించారు. పొన్నకల్‌లో గురువారం పార్టీ యూత్ బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. 55వ బూత్‌కు రామకృష్ణ, 56కు వి.రాజేశ్వర్‌రెడ్డి, 57కు కావలి ప్రశాంత్‌కుమార్, 58కి నరేష్‌లను ఎంపిక చేసినట్లు శరత్ కుమార్‌రెడ్డి తెలిపారు. వారిని శాలువాలతో సత్కరించారు. గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య, సుదర్శన్‌రెడ్డి, దోమ రంజిత్, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మిడ్జిల్ ఎస్‌ఐగా ఆనంద్

మిడ్జిల్: ఉన్నత అధికారులు మిడ్జిల్ ఎస్‌ఐగా ఆనంద్‌ను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న శివనాగేశ్వర్ నాయుడును భూత్పూర్- 2 ఎస్‌ఐగా బదిలీపై వెళ్లారు.

బాధితకుటుంబాలకు పరామర్శ

అడ్డాకుల: ముత్యాలంపల్లికి చెందిన కొత్త రాఘవరెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ ఎస్.రాజశేఖర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. రాఘవరెడ్డి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా రాచాలలో మృతి చెందిన కృష్ణయ్య మృతదేహం వద్ద నివాళులర్పించారు. బాధితకుటుంబ సభ్యుడు ఐబీ డీఈఈ గోపాలచారిని పరామర్శించి ఓదార్చారు. ప్రతాప్ రెడ్డి, కేవీఎస్‌రెడ్డి, ఖాజాఘోరీ, బాలకృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, కొండన్న, రవీందర్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, మహేష్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

అడ్డాకుల: బలీదుపల్లికి చెందిన నర్సింహ కుమారుడికి ఇటీవల ఆపరేషన్ కావడంతో బాధితుడిని గురువారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పరామర్శించారు. పెద్దమందడి బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వేణుయాదవ్, ఎంపీటీసీ గణేష్, మాజీ ఎంపీపీ దయాకర్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ ఇవ్వడంపై హర్షం

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్‌అలీఖాన్‌లకు అవకాశం ఇచ్చే విషయంలో సీఎం నిర్ణయం హర్షదాయకమని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుఖ్ హుస్సేన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సామాజిక స్పృహ ఉన్న వీరిద్దరిని చట్టసభలకు ఎంపికచేయడం వల్ల తెలంగాణలో అణగారిన వర్గాలకు ప్రయోజనం ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ప్రొఫెసర్ కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వడంపై టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజీవ్‌రెడ్డి, చంద్రనాయక్‌లు గురువారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

వైభవంగా ఉర్సు



అడ్డాకుల: పెద్దమునుగల్‌ఛేడ్ శివారులోని జహంగీర్ పీర్ల దర్గా వద్ద ఉర్సు వైభవంగా సాగుతోంది. ఈ సందర్భంగా బుధవారం రాత్రి గంధం ఊరేగింపు చేపట్టారు. గురువారం దర్గాలో ఉర్సు సిరాక్ నిర్వహించారు. దర్గా సమీపంలో కందూర్లు చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు. చంద్రయ్య, అంజనేయులు, ఖాజాఘోరీ తదితరులు ఉన్నారు.



చిన్నచింతకుంటలో..



రాజాపూర్‌లో..



ఎంవీఎస్ కళాశాలలో ఓటరు..

ఓటుహక్కు వజ్రాయుధం

సాక్షినెట్‌వర్క్: ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని ఆయన కోరారు. గురువారం మహబూబ్‌నగర్ స్టేడియం గ్రౌండ్ వద్ద 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటు అవగాహన కోసం నిర్వహించిన ర్యాలీని అదనపు కలెక్టర్‌లు ఎస్. మోహన్‌రావు, శివేంద్ర ప్రతాప్‌లు జెండా ఊపి ప్రారంభించారు. యువజన సంక్షేమ అధికారి శ్రీనివాసులు, అర్బన్ తహసీల్దార్ రాధాకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ఓటర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన వారు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వైస్‌ప్రిన్సిపాల్ సత్యనారాయణగౌడ్, అధ్యాపకులు నాగరాజు, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

జేపీఎన్‌సీలో

జేపీఎన్‌సీలో ఓటర్స్ డే సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ సుజీవన్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో ర్యాలీని ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

అడ్డాకుల, మూసాపేట మండల కేంద్రాల్లో గురువారం జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అడ్డాకులలో తహసీల్దార్ ఘన్సీరాం, ఎంఈఓ నాగయ్య, కళాశాల ప్రిన్సిపాల్ అంజన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ భీమన్నయాదవ్‌లు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఓటు వజ్రాయుధం వంటిదని.. సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

మిడ్జిల్‌లోని కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ దగ్గర జడ్చర్ల-కల్వకుర్తి ప్రధాన రహదారిపై మానవహారం నిర్వహించారు. తహసీల్దార్ రాజునాయక్, ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఆర్ఐ రామాంజనేయులు పాల్గొన్నారు.

గండేడ్ పరిధిలోని వెన్నచేడ్, సల్కర్‌పేట్, గండేడ్, కొమిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఓటరు దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. డీటీ బాలప్రసాద్, ఆర్ఐ రఘువేందర్, జనార్దన్ పాల్గొన్నారు.

బాలానగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డీటీ నిఖితారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



జేపీఎన్‌సీలో



నవాబుపేటలో..

నవాబుపేట మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, సర్పంచ్ గోపాల్‌గౌడ్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, కిరణ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, నర్సింహులు, గిరి, లక్ష్మయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్‌లో తహసీల్దార్ విద్యాసాగర్‌రెడ్డి, ఎంపీడీఓ లక్ష్మీదేవి, హెచ్‌ఎం ఆనంద్‌కుమార్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంట మండల కేంద్రంలో తహసీల్దార్ సి.కృష్ణయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



మిడ్జిల్: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జనవరి 24న మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన పోటీలలో వస్పుల ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటారు. అక్షిత, కావ్య బాల్య వివాహాలు అంశంపై, డ్రాయింగ్ విభాగంలో.. అలాగే బాల కార్మికులు వ్యాస రచన పోటీల్లో శ్రీలేఖ, అర్చన ప్రతిభ కనబర్చి జాతీయ పురస్కారాలకు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మోహన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను గురువారం పాఠశాల వద్ద అభినందించారు.

చెరువునీటి అక్రమ వినియోగం తగదు

నవాబుపేట: గ్రామానికి చెందిన పెద్ద చెరువు నీటిని అక్రమంగా బోరుమోటర్ బిగించి వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని చౌడూర్ సర్పంచ్ వెంకటేష్‌తో పాటు రైతులు నీటి పారుదల, రెవెన్యూ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. పశువుల తాగడం కోసం నీటి నిల్వ చేస్తున్న తరుణంలో నిబంధనలకు విరుద్ధంగా తోడటం బావ్యం కాదన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దామని గురువారం జరిగిన సమావేశంలో కౌన్సిల్ తీర్మానం చేసింది. చైర్‌పర్సన్ లక్ష్మి, కమిషనర్ మహమూద్‌షేక్‌ల ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశం కొద్దిసేపు సభ్యుల మధ్య వాగ్వాదాలతో కొనసాగింది. పందుల తరలింపుపై కొందరు సభ్యులు విచారణ జరిపించాలని కోరారు. ఎన్నికల ముందు అనుమతి లేకుండా చేపట్టిన పనులకు సంబంధించి బిల్లులు రాకుండా చేయాలని పట్టుబట్టారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య వాగ్వాదం నడిచింది. టీఎఫ్ఐడీసీ ద్వారా రూ.25కోట్లు తీసుకురాగా వాటిలో రూ.2.90 కోట్ల నిధులకు సంబంధించి టెండరు పూర్తిచేసి పనులు ప్రారంభించినట్లు బీఆర్‌ఎస్ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన నిధుల విషయంలో తాత్సారం చేసి వెనక్కివెళ్లేలా చేశారంటూ కాంగ్రెస్ సభ్యులు ఆరోపించారు. ఎన్నికల ముందు కొన్ని ప్రాంతాల్లో ఎలాంటి తీర్మానాలు, ఆమోదం లేకుండా బడ్జెట్ కేటాయించకుండా పనులు చేశారని వాటి బిల్లులు ఆమోదించవద్దని కొందరు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అయితే ప్రజల డిమాండ్ దృష్ట్యా పనులు చేపట్టామని.. బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు తెలిపారు.

అభివృద్ధికి సహకరిస్తా

సమావేశానికి రాకపోయినా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కాంగ్రెస్ కౌన్సిలర్ రాజు ద్వారా సభ్యులకు సందేశం పంపించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపినట్లు రాజు వివరించారు. పాలకవర్గానికి, అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారని పేర్కొన్నారు. వైస్ చైర్‌పర్సన్ సారిక, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు



గుండేడ్‌లో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బాలానగర్: గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం పురోగమిస్తాయని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. మండలపరిధిలోని చింతకుంట తండాలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనం, గుండేడ్‌లో ఆరోగ్య ఉపకేంద్రం, పల్లె ప్రకృతి వనాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అభివృద్ధి విషయంలో కృతనిశ్చయంతో ఉందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామాల అభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సర్పంచ్‌లు నర్సింహారెడ్డి, స్వప్న, ఎంపీటీసీ స్నేహలత, భాస్కర్, శంకర్ నాయక్, వెంకటరెడ్డి, హరిసింగ్, నర్సింహ, దత్తాత్రేయ పాల్గొన్నారు.

యువత దేశానికి భవిత



ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేస్తున్న డీకే అరుణ, నాయకులు

జడ్చర్ల టౌన్: యువతనే దేశానికి భవిత, వెన్నెముక అని బీజేపీ నాయకురాలు డీకే అరుణ అన్నారు. గురువారం పట్టణంలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని ప్రధాని సందేశాన్ని వర్చువల్ ద్వారా విద్యార్థులకు వినిపించే కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. మోదీ ప్రభుత్వ హయంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు అందరి భాగస్వామ్యం అవసరమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వినియోగించుకుని బీజేపీని గెలిపించాలన్నారు.

టికెట్ ఖరారు అధిష్టానందే..

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ వచ్చినా అందరం కలిసి పనిచేస్తామని, టికెట్ కేటాయింపు కోసం ఓ కమిటీ ఉంటుందని, దాని ద్వారా అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. టికెట్ ఆశించడం తప్పుకాదని, పోటీ చేయాలనుకున్న ఎవరైనా ఆశించవచ్చన్నారు. చివరకు అధిష్టానం ఎవరిని ఖరారు చేసినా అందరం కలిసి గెలిపించుకుంటామన్నారు. ఈ పర్యాయం రాష్ట్రంలో 12స్థానాలు గెలుచుకోబోతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మాజీ సర్పంచ్ సీతారాం జవహర్, సామల నర్సింహులు, సాహితిరెడ్డి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

మానవ జన్మను సార్థకం చేసుకోవాలి

టీటీడీ ధర్మ ప్రచార సమితి జిల్లా అధికారి రామాచారి

దేవరకద్ర: ఎన్నో జన్మల పుణ్యఫలం మానవ జన్మ అని.. పవిత్ర మైన ఈ జన్మను సార్థకం చేసుకోడానికి భగవత్ సంకల్పంతో జీవించాలని టీటీడీ హిందూ ధర్మ ప్రచార సమితి ఉమ్మడి జిల్లా అధికారి ఉత్తరపల్లి రామాచారి కోరారు. గురువారం హిజిలాపూర్‌లో పుష్య మాసం పౌర్ణమి పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు మాతృభక్తి, సోదర భావం, బంధు ప్రీతి కలిగి ఉండాలని అప్పుడే మానవ అనుబంధాలు ఎల్లకాలం కొనసాగుతాయని అన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ లోక కల్యాణం కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. దేవాలయాన్ని వేదికగా చేసుకుని ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పర్వదినాలను ఐక్యమత్యంగా జరుపుకొని గ్రామ సుభిక్షం కోసం అందరి శ్రేయస్సు కోసం సామూహిక పూజలు చేయాలన్నారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనారాయణ, సర్పంచ్ బుచ్చారెడ్డి, భజన మండలి భక్తులు, శివస్వాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న భక్తులు

'కొండా' సేవలు అభినందనీయం

గండేడ్: చేవేళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సేవలు అభినందనీయమని గండేడ్ బీజేపీ అధ్యక్షుడు ప్రభునాయక్ అన్నారు. గురువారం మండలంలోని డీఎస్‌టీజీఎస్ పంచలింగాల్ తండా స్కూల్‌లో స్వచ్ఛ విద్యాలయ ద్వారా మరుగుదొడ్లను శుభ్రం చేస్తున్న ట్రక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా మండలానికి ఒక వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ స్ఫూర్తితో కొండ మండలానికి ఒక వాహనం ఇవ్వడం హర్షనీయమన్నారు. దీంతో మండలంలోని 31 స్కూళ్ల మరుగుదొడ్లను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్, రవి, భాస్కర్, రవి పాల్గొన్నారు.

రక్తహీనత నిర్మూలనే లక్ష్యం



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

నవాబుపేట: రక్త హీనత రహిత ముక్త్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బాధితులను గుర్తించి వారికి తగిన చికిత్స అందించే కార్యక్రమం చేపట్టినట్లు వైద్య బృందం సభ్యులు నవీన్‌చంద్ర, ప్రవీణ్‌కుమార్, హబీబ్‌హుస్సేన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో 134 మంది బాలికలకు పరీక్షలు నిర్వహించి నమూనాలు సేకరించారు. సిబ్బంది శరభలింగం, శ్రీనివాస్, అవినాష్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

ఓటరు దరఖాస్తుల పరిశీలన

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి నటరాజ్ ఓటు నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అలాగే మార్పులు, చేర్పులు, తప్పుల సవరణ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణం వాటిని పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను, క్లెయిమ్స్‌ను కూడ పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల డీటీ రహమాన్ పాల్గొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

మహమ్మదాబాద్: వేధింపుల ఘటనపై మండలపరిధిలో గురువారం కేసున మోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. మొకర్లబాద్‌కు చెందిన భానుప్రసాద్ గతంలో మోటార్‌పై వెళ్తుండగా తన తండ్రి నర్సోజీ వాహనంతో పాటు, రూ. పదిహేను వేలు లాక్కొన్నాడు. అదేవిధంగా కుటుంబ వ్యవహార విషయంలోనూ భానుప్రసాద్ తల్లిని వేధిస్తున్నాడు. విషయంపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

ఇసుకట్రాక్టర్ పట్టివేత

మహమ్మదాబాద్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు గురువారం పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్నవార్వాల్ శివారులో అక్రమంగా ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్‌ను గురువారం బీట్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి లేకపోవడం డ్రైవర్ ట్రాక్టర్‌ను వదిలేసి పారిపోయాడని వివరించారు. ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేడుకలకు సర్వం సిద్ధం



మహబూబ్‌నగర్‌లో..

గణతంత్ర వేడుకలకు జడ్చర్ల మున్సిపాలిటీలో సర్వంసిద్ధం చేశారు. పాతబజార్ గాంధీ విగ్రహం వద్ద తొలి జాతీయపతాకాన్ని ఎగురవేయనున్నారు. అనంతరం కావేరమ్మపేటరోడ్, ఆటోస్టాండ్, రైతుబజార్, పురపాలక సంఘం కార్యాలయం వద్ద జాతీయ పతాకం ఎగురవేసేందుకు మున్సిపాలిటీ అధికారులు సన్నద్ధం చేశారు. మహబూబ్‌నగర్ రూరల్ మండల పరిధిలో వేడుకలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మహబూబ్‌నగర్ అర్బన్, రూరల్ తహసీల్దార్ కార్యాలయాలు ముస్తాబు చేశారు. – సాక్షినెట్‌వర్క్



బాదేపల్లిలో పరేడ్ ప్రాక్టీస్ చేస్తున్న విద్యార్థులు

గ్రామపంచాయతీకి తాళం వేసిన సర్పంచ్

కార్యదర్శి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపణ



తాళం వేసి ఉన్న పంచాయతీ కార్యాలయం

గండేడ్: పనిచేయడానికి తీర్మానం ఇవ్వడం లేదని సర్పంచ్ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో అండర్ డ్రైయినేజీ నిర్మాణానికి దాదాపు ఏడాది క్రితం సామగ్రి తీసుకువచ్చారు. కానీ గతంలో చేసిన పనుల బిల్లులు రాకపోవడంతో అప్పట్లో డ్రైయినేజీ పనులు చేయలేకపోయారు. తాజాగా పెండింగ్ బిల్లులు రావడంతో పనులు చేయడానికి సిద్ధం అయ్యారు. అవసరమైన తీర్మానం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి శశికళని సర్పంచ్ చంద్రకళ కోరారు. కాగా ఆమె కాలయాపన చేశారు. దీంతో మరోమారు గురువారం తీర్మానం ఇవ్వాలని సర్పంచ్ కోరారు. పనులకు ఇవ్వడానికి సరిపడా ఖాతాల్లో డబ్బులు లేవని కార్యదర్శి చెప్పారు. దీంతో చేసేదిలేక సర్పంచ్ పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు. కార్యదర్శి సమస్యల పరిష్కారానికి సహకరించడం లేదని ఆరోపించారు. కాగా విషయంపై కార్యదర్శి శశికళ ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, ఎంపీఈఓ శంకర్‌నాయక్‌కు తెలియజేశారు. అయితే విషయంలో గ్రామపెద్దలు జోక్యం చేసుకొని కార్యదర్శితో మాట్లాడారు. ముందుగా మెటీరియల్ కొనిపెట్టుకున్నారని ఇబ్బంది పెట్టడం సరి కాదన్నారు. కాగా డబ్బులు లేనందునే తీర్మానం ఇవ్వలేదని కార్యదర్శి పేర్కొన్నారు. విషయంపై ఇన్‌చార్జ్ ఎంపీడీఓ మాట్లాడుతూ డబ్బులు ఉంటేనే తీర్మానం ఇవ్వాలని సూచించారు. కాగా డబ్బులు వచ్చినపుడు తీసుకుంటామని.. ఇస్తే పనులు చేస్తామని సర్పంచ్ చంద్రకళ చెప్పారు. దీంతో తీర్మానం ఇవ్వడానికి కార్యదర్శి ఒప్పుకోవడంతో గొడవ సద్దుమణిగింది.